శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు సిటీ, అక్టోబర్ 22, ప్రభాతవార్త** విజయదశమి సందర్భంగా నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జిల్లా ప్రజలకు, వైసీపీ శ్రేణులకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. జగన్మాత దుర్గమ్మ చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా ఈ పండుగ జరుపుకొంటున్నామని గుర్తు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖశాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు వరించేలా దుర్గామాత దీవించాలని ఆకాంక్షించారు.

## విజయలక్ష్మీ దేవిగా ఆధిలక్ష్మీ అమ్మవారు



**పెంచలకోన(రాపూరు), అక్టోబరు22ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహా స్వామి వారి పట్టమహిషి అయిన శ్రీ ఆధిలక్ష్మీ అమ్మవారికి నిర్వహిస్తున్న దశరా శరన్న వరాత్రోత్సవాలలో బాగంగా 8వ రోజైన ఆదివారం అమ్మవారువిజయలక్ష్మీ దేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారి మూల మూర్తికి పట్టువస్త్రాల సమర్పణపూలాంగి సేవ,అమ్మవారి ఉత్సవ మూర్తికి పాలు,పెరుగు ,నెయ్యి,తేనే.పంచదార,పలురకాలైన పండ్ల రసాలు, వివిధసుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం(అబిషేకం), నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి కుంకుమ పూజా,ప్రాకారోత్సవం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు.భక్తులకు కావలసిన వసతి,బోజన సౌకర్యాలను ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి నారాయణలు పర్యవేక్షించగా స్వామి వారి పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో ఆలయ ప్రధానార్చకులు గూండ్లూరు సీతారామయ్య స్వామి, పెంచలయ్య స్వామిల ఆధ్వర్యంలో అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు నిర్వహించారు.స్వామి వారి పూజా కార్యక్రమాలకు ఉభయకర్తలుగా తానంచర్లకు చెందిన చెన్ను తిరిపాల్ రెడ్డి,అనిత దంపతులు, అనంతసాగరం మండలం లింగంగుంట గ్రామానికి చెందిన మెట్టుకూరు ధనుంజయ రెడ్డి,సంపూర్ణమ్మదంపతులు,కడపకు చెందిన కోండ్రెడ్డి వెంకట సుబ్బారెడ్డి, తానంచర్ల గ్రామానికి చెందిన చెన్ను క్రిష్ణ కిశోర్ రెడ్డి, శిల్పా చైతన్య దంపతులు, చెన్ను అశోక్ కుమార్ రెడ్డి, మాళవిక దంపతులు, చెన్ను బాస్కర రెడ్డి, వెంకటరత్నమ్మ దంపతులు వ్యవహారించారు.

## ఉదయగిరిలో అటవీశాఖ రెడ్అలర్ట్



**ఉదయగిరి, అక్టోబర్22, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని అటవీశాఖ అధికారి తుమ్మల ఉమా మహేశ్వరరెడ్డి సిబ్బందితో సంయుక్త సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి అటవీశాఖరేంజ్ పరిధిలోని ఉదయగిరి,సీతారామాపురం,దుత్తలూరు,వరికుంటపాటు మండల పరిధిలలోని అడవులలో ఎవ్వరూ కూడా అడవికి నిప్పు అంటించడం,జంతువులను వేటాడటం లాంటివి చేసినట్లయితే 1972 అటవీవన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అటవీశాఖను ఆనుకుని ఉన్న పొలాలకు కరెంటు కంచెలు ఏర్పాటు చేసిన రైతులు వెంటనే తొలగించాలని అటవీ జంతువులకు హాని కలుగకుండా చూడాలని పంటలను కాపాడుకోవడానికి ప్రత్యామ్నాయం చూసుకోవాలని తెలిపారు.యాంటి ఫోచింగ్ సెల్ ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి,చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఆంధ్రప్రదేశ్ శాఖ నుండిఅందిన ఉత్తర్వుల మేరకు వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే 18004955909 అనే నెంబర్‌కు వివరాలు అందించాలని,వారి విషయం గోప్యంగా ఉంచుతామని తెలిపారు.అటవీ ప్రాంతంలో అక్రమ వేటకు కరెంటు తీగలను గుర్తించడానికి టీమ్‌లు ఏర్పాటు చేశామని ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి ఉండాలని వారు తెలిపారు.

## జిల్లాకు నూతన డిఆర్‌ఓ నియామకం



నెల్లూరు అర్బన్,అక్టోబర్22,ప్రభాతవార్త శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నూతన డిఆర్‌ఓగా ఎస్.లవన్న నియామకం అయ్యారు.గతంలో గుంతకల్లు,ఆర్డీవోగా పనిచేసి నెల్లూరు జిల్లా డిఆర్‌ఓగా రానున్నారని ఈ మేరకు ఉత్తర్వులు అందు కున్నారు.

## మహిళాశక్తికి ప్రతీక విజయదశమి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



**ఆత్మకూరు, అక్టోబర్22, ప్రభాతవార్త** : చెడుపై మంచి సాధించిన విజయం. దీనికి తోడు శక్తిరూపిణిలో అమ్మవారు రాక్షస సంహారం చేసి మహిళాశక్తికి ప్రతీకగా నిలిచిందని ఆవిజయానికి గుర్తుగా విజచదశమి పండుగ జరుపుకోవడం ఆనవాయితీ అని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఆయన విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈపండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని, దుర్గామాత అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరారు.

## వైభవంగా అంకురార్పణ



**కోవూరు, అక్టోబర్21 ప్రభాతవార్త** : కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో స్వామివార్ల పున:ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవంలో భాగంగా ఆదివారం సాయం త్రం ఆలయంలో రుత్వికుల ఆధ్వర్యంలో విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహ వాచనం, రక్షాబంధనం, అంకురార్పణ కార్యక్ర మాలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. ఈ సందర్భంగా రుత్వికులు శ్రీ శ్రీకాం తాచార్యులు, కృష్ణమాచార్యులు, శ్రీనివాసా చార్యులు, నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అజస్ర దీపారాధన కార్యక్రమాలు కన్నులపండువగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, పాలకవర్గం సభ్యులు పి. వెంకటేశ్వర్లురెడ్డి, పి. సందీప్, సీహెచ్ బుజ్జమ్మ, పి. మస్తాన్, రత్నమ్మ, లక్ష్మి, తదితరులు ఉన్నారు.

## మహిషాసురమర్దని అలంకారంలో శ్రీఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారు



బుచ్చి అక్టోబర్ 22 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం కాశీపాళెంలోని శ్రీ ఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మ వారి సన్నిధిలో జరుగుతున్న శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా అమ్మవారు మహిషాసుర మర్దని అ లంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గోని అమ్మవారిని దర్శించుకున్నా రు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా కీర్తిశేషులు నున్నా పెంచలయ్యభార్య ఆదిలక్ష్మమ్మ జ్ఞాపకార్దం కు మారుడు సుధాకర్‌రావు భార్య విజయలక్ష్మీ, మనుమడు, జగదీష్ ,మనమరాలు వాయిగుండ్ల తేజశ్వని , అభిలాష్ ,కుమారుడు వెంకట సా యి, రెయాక్ష, వ్యవహారించారు.పూలంగిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఆలయ క మీటి అద్యక్షులు బండారు వేణుగోపాల్, కార్య దర్శులు సరాబు వెంకట నాగేశ్వరరావు, అమ ర్తలూరు రాజారమేష్ ,కమీటి సభ్యులు పర్యవేక్షించారు.

## మహిషాసుర మర్దిని అలంకారంలో కామాక్షితాయి



సంగం అక్టోబర్ 22 ప్రభా తవార్త మండలకేంద్రమైన సం గంలోని కామాక్షిసమేత సంగమే శ్వరస్వామి వారి సన్నిధిలో శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా కామాక్షిదేవి అమ్మవారు మహిషాసుర మర్దిని అలం కారంలో భక్తులకు దర్శనమి చ్చారు.భక్తులు పెద్దఎత్తున పాల్గోని అమ్మ వారిని దర్శించుకున్నా రు.భక్తులకు ఆల య కమీటి వారు తీర్ద ప్రసాదాలు అంద జేశారు.

## దూర్గదేవి అలంకారంలో అన్నపూర్ణాదేవి



**వింజమూరు, అక్టోబర్22, ప్రభాతవార్త** : వింజమూరులోని శ్రీగంగా,అన్నపూర్ణ సమేత శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలోశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీదుర్గాదేవి అ లంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేధ్యాలు సమ ర్పించారు. సాయంత్రం ఉభయకర్తలు కటకం రాంబాబు- సుజాత , కుమార్తెలు అనుమ ఉష, అనుమ శిరీష, కుమారులు గురు వెంకటసురేష్, రూపేష్‌కుమార్‌లు మేళతాళాలతో, భాణా సంచా మోతల మధ్య, భాజాభజంత్రీల మధ్య ఉభయాన్ని అం గరంగ వైభవంగా తమ నివాసం నుండి ఆలయానికి తీసుకె ళ్ళారు. అమ్మవారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అర్చ కులు టి.వి.ఎన్.ఫణిశర్మ, సత్యనారాయణశర్మ, నర్శిం హాచార్యులు , సుబ్రహ్మణ్యం శర్మలు కార క్యక్రమాలను నిర్వహించారు. ఇఒ మల్లిఖార్జునరెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## జొన్నవాడ కామాక్షితాయికి వెండి గంగాళం బహుకరణ



బుచ్చి అక్టోబర్ 22 ప్రభాతవార్త పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో జరుగుతున్న శరన్నవరాత్రి వేడుకలలో అమ్మవారికి మినగల్లు గ్రామానికి చెందిన కాకుటూరు సుగు ణమ్మ వెండి గంగాళం బహుకరిం చారు. చెన్నైకి చెందిన జక్కా సుస్మిత అమ్మవారికి వెండి చెంబు కానుకగా సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు వెండి వస్తువులు బహుకరించినవారికి ప్రత్యేక దర్శనం కల్పించి వారికి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.బ ఈ రెండు వస్తువులు నిత్యాభిషేకంకోసం వినియోగించనున్నట్లు తెలిపారు.

## దుర్గాదేవి అలంకారంలో శ్రీ కనకదుర్గమ్మ



**కావలి, అక్టోబరు 22 ప్రభాతవార్త** కావలి రైల్వే స్టేషన్ సమీపంలోని భవానీ పురంలో వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలో దసరా ఉత్సవాలలో భా గంగా ఆదివారం అమ్మవారు శ్రీ దుర్గా దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని భక్తులు దర్శించు కు ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు ప్రత్యేక పూజ లు, హోమాలు జరిగాయి. భక్తులకు తీంర్ధప్రసాదాలు అందజేశారు. ఆలయ అధ ్యక్షులు పల్లపు మోహన్, సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## శ్రీ దుర్గాదేవి అలంకారంలో కలుగోళ శాంభవి



**కావలి, అక్టోబరు 22 ప్రభా తవార్త** కావలి గ్రామదేవత శ్రీ కలుగోళ శాం భవి దేవస్థానంలో దసరా శరన్న వరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆది వారం అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమి చ్చారు. భక్తులు అమ్మవారిని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి పులి వాహన సేవ ఎంతో వైభవంగా జరిగింది. ఉద యం నుండి రాత్రి వరకు అమ్మ వారికి విశేష పూజలు, హోమాలు నిర్వహిం చారు. ఆలయం వద్ద జరిగిన నృత్య ప్రదర్శనలు అందరిని ఎంతగానో ఆకట్టుకు న్నాయి. ఆలయ ధర్మకర్త కసవరాజు కృష్ణమోహన్, ఆచారపు కర్తలు భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## విష్ణాలయంలో వీరలక్ష్మి

### అలంకారాన్ని దర్శించుకున్న భక్తులు



**కావలి, అక్టోబరు 22 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని శ్రీ లక్ష్మీకాం తస్వామి ఆలయ ప్రాంగణంలో వేంచేసి వున్న శ్రీ రాజ్యలక్ష్మి అమ్మ వార్ల ఆలయంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం వీరలక్ష్మి అలంకారాన్ని భక్తులు దర్శించుకున్నారు. ఆలయంలో విశేష అర్చనలు నిర్వహించారు. ఆలయ అనువంశిక అర్చకులు నారా య ణం రామాచార్యులు, నారాయణం హనుమత్‌ప్రసాద్‌లు అమ్మ వారికి ప్రత్యేక అలంకారం చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## దుర్గాదేవి అలంకారంలో కామాక్షితాయి



బుచ్చి అక్టోబర్ 22 ప్రభాతవార్త ప విత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో జరుగుతున్న శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా కామాక్షితాయి అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున పాల్గోని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రమ ణ్యనాయుడు, ఆలయ ఇఒ విరు పార్ఝుల గిరికృష్ణా ,పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రానికి పరిశ్రమలు,పెట్టుబడులు



**ముత్తుకూరు, అక్టోబర్22, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రానికి పరిశ్రమలు,పెట్టుబడులు వస్తాయని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ ఒడ్డి అన్నారు.ఆదివారం ముత్తుకూరు మండలంలోని నేలటూరు గ్రామంలో బాబుతో నేను ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక నాయకులు,కా ర్యకర్తలతో కలిసి వారి బాధలు అడిగి తెలుసు కు న్నారు.భూములు కోల్పోయిన వారికి ఇంతవరకు కొంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని కృష్ణపట్నం పోర్టును ఆదాని పోర్టుకి దారాదత్తం చేసి అదే విధంగా ఏపి జన్కోని ఆదానికే అప్పగించేందుకు సన్నాహాలు చేస్తున్నారని ఆయన అన్నారు.విడ్డూరం ఏమిటంటే చంద్రమోహన్‌రెడ్డే ప్రైవేటీకరణ ప్రోత్సహిస్తున్నారని మంత్రి చెప్పడం ఎంతవరకు సమజసమ న్నా రు.చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసులు పెట్టి వైసీపీ నాయకులు పైశాచిక ఆనందంతో బతుకుతున్నారని కడిగిని ఆణిముత్యంలా బయటకు రాగానే టిడిపి జనసేన సంయుక్తంగా 2024లో ఒక ప్రభంజనం సృష్టించబోతున్నామని మన ప్రభుత్వం రాగానే ఎవరిపైనఅయితే అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టి ఉంటారో వారికి అండగా ఉంటామన్నారు.ఈ ప్రభుత్వ హయాంలో కరెంటు చార్జీలు,నిత్యావసర వస్తువుల దరలుఆకాశాన్ని అంటుతున్నాయన్నారు.నవంబర్ 1నుంచి 20వ తేదీ వరకు బాబుతోనే గ్యారెంటీ కార్యక్రమానికి శ్రీకారం చుడుతామన్నారు.సర్వేపల్లినియోజకవర్గంలో ఉంటానని,నా జీవితం సర్వేపల్లికే అంకితమ న్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగిన భూదోపిడీపై ఆధారాలతో బయటపెడతామన్నారు.వైసీపీ ఆగడాలు రోజురోజుకూమితిమీరి పోతున్నాయని ఇంకా 5,6నెలల్లో రాష్ట్రంలో వైసీపీని ఇంటికి పంపడం తథ్యమన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పరిశీలకులు డి.పెంచలయ్య,బొమ్మి సురేంద్ర, మండల పార్టీఅధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహ న్‌రెడ్డి,వెంకటాచలం మండల అధ్యక్షులు గుమ్మడి రాజాయాదవ్,జనసేన నాయకులు సురేష్,మండల బిసి సెల్ నాయకులు సీనయ్య,మునిరెడ్డి,రాగాల శివకృష్ణ,కోదండరామయ్య,మైనారిటీ నాయకులు ఆలిముత్తు,ఈశ్వరయ్య,సురేష్,రవీంద్ర,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# రామస్వామిపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం



ఆత్మకూరు,అక్టోబర్22,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రజలందరి కోసం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను నర్విహిస్తూ ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తూ వారి కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మళీ ్ళ ముఖ ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని రామస్వామిపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే మేకపాటివిక్రమ్‌రెడ్డికి స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. మేకపాటిని పూలమాలలు,శాలువాలతో సత్కరించారు. డప్పు వాయిధ్యాలతో ఎమ్మెల్యేను తమ గ్రామానికి ఆహ్వానించారు. ఈసందర్భంగా గ్రామంలో ప్రతి గడపకు వెళ్ళిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందచేసి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారాగత సంవత్సరం రోజులుగా పర్యటిస్తూ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలను వారి సమస్యలను తెలుసుకుంటూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మన్నారు. ఆరోగ్యశ్రీపథకం అమలులో ఉన్నప్పటికీ జగనన్న ఆరోగ్య సుక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో దేశంలో ఏ ముఖ్యమంత్రి చయని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కాంపులను ఏర్పాటు చేసి వైద్యసేవలను స్పెషలిస్టు వైద్యులతో అందించే కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. ప్రజలు తెలుపుతున్న ప్రతి సమస ్యకు సత్వర పరిష్కారం లభించే విధంగా సచివాలయ ,వాలంటీర్ల వ్యవస్థను , నాయకుల ద్వారా ఆసమస్యలను వెంటనే పరిష్కారం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమం అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో రానున్న ఎన్నికల్లో 175కు 175స్థానాల్లో విజయం సాధిస్తామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నవంబర్2వ తేదీ ఆత్మకూరులోని ఆంధ్రా ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్‌మేళా ఏర్పాటు చేశామని, నిరుద్యోగ యవుత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ కుటుంబం గత 50సంవత్సరాల నుంచి మౌళిక సదుపాయాలు కల్పించే వ్యాఆపర సంస్థలను నడుపుతుందని ప్రతి సంస్థలో ఆర్థిక శాఖ లావాదేవీల విషయంలో పలు శాఖల అధికారులు వచ్చి విచారణ చేయడం సాధారమని, వారు కోరిన సమాచారాన్ని అందజేస్తూ తాము సహకారం అందించామనిఎమ్మెల్యే వివరించారు. ఎంపిడిఒ పి.ఐజాక్‌ప్రవీణ్, ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి, సిండికేట్ బ్యాంక్ ఫార్మర్‌సొసైటీ చైర్మెన్ సానా వేణుగోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఇందూరు వెంకటరమణారెడ్డి, ఆత్మకూరు మండల కన్వీనర్ జి.శ్రీనివాసులురెడ్డి పాల్గొనా న్నరు.

## కామాక్షితాయి సేవలో మంత్రి కాకాణి కుమార్తె



**బుచ్చి అక్టోబర్ 22 ప్రభాతవార్త** : పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయిని వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజిత దర్శించుకున్నారు. ఆలయ ఛైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు దంపతులు,ఆలయ ఇఒ విరుపార్జుల గిరికృష్ణ, వారికి స్వాగతం పలికారు. వారి గోత్రనామాలతో పూజలు నిర్వహించి అతిధులను శేషవస్త్రంతో సత్కరించారు. ప్రసాదాలు అందజేశారు.

## కనకదుర్గమ్మ ఆలయంలో టిడిపి నేత మాలేపాటి హోమ పూజలు



**కావలి,అక్టోబరు 22 ప్రభాతవార్త** : కావలి పట్టణ వడ్డిపాళెంలో వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు విశేష హోమ పూజలు నిర్వహించారు. దసరా ఉత్స వాలను పురస్కరించుకొని ఆదివారం ఈ ఆలయంలో వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య మాలేపాటి హోమ పూజలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విడుదల కావాలని ఆయన పూజలు చేశారు. కావలి నియోజకవర్గ ప్రజలందరికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా వుండాలని ఆకాంక్షించారు. లక్ష్మిగణపతి హోమం, దుర్గాసూక్త,శ్రీసూక్త ఆయుష్ హోమాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు టిడిపి నేతలు పల్లపు మోహన్, కొల్లూరు అశ్వని, గుంజి అహ్మద్, తన్నీరు ప్రభాకర్, పల్లపు వెంకటేష్, పల్లపు శ్రావణ్, యనమల వెంకటేష్, పొనగళ్ల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో విద్యుత్ బిల్లులు కట్టించుకుంటాం

**కావలి, అక్టోబరు 22 ప్రభాతవార్త** : దసరా సెలవుల్లో ఈ నెల 23,24 తేదిలలో కూడా విద్యుత్ బిల్లులు కట్టించుకుంటామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కావలి ట్రాన్స్‌కో ఎఇ వై.వసంతరావు తెలిపారు. కావలి వెంగళరావునగర్‌లోని రెగ్యులర్ రెవెన్యూ కలక్షన్ ఆఫీసులో (కరెంట్ ఆఫీసు) ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కరెంటు బిల్లులు కట్టించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## కేరళ ఎక్స్‌ప్రెస్ ఢీకొని వృద్దుడు మృతి

**బిట్రగుంట, అక్టోబరు 22 ప్రభాతవార్త** : విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వరపాలెం రైల్వే గేటు వద్ద ఆదివారం కేరళ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని గుర్తు తెలియని వృద్దుడు మృతి చెందినట్లు జిఆర్‌పి ఎస్‌ఐ అరుణకుమారి తెలిపారు.మృతుడి వయసు 65 నుంచి 70 సంవత్సరాల మధ్య వుంటుందని తెలిపారు. మృతుడు నలుపు రంగు చొక్కా, ఆకుపచ్చ రంగు లుంగీ ధరించి వున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## అభివృద్ధిని గుర్తు పెట్టుకున్నందుకు ఆనందంగా ఉంది



నెల్లూరు,అక్టోబరు22 ప్రభాతవార్త-వైద్యం తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉండగా తాను మంత్రిగా ఉండి చేసిన అభివృద్ధిని నగరవాసులు ఇంకా గుర్తు పెట్టుకోవటం చాలా సంతోషంగా ఉందని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. ఆది వారం ఆయన 15,47డ ఇవిజన్స్ ఇన్‌చార్జ్‌లు కోకు మహేందర్‌రెడ్డి, కమ్మ కళ్యాణి, పెంచలనాయుడులు చేపట్టిన గడపగడప కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతు అభివృద్ధిని గుర్తుపెట్టుకున్న నగర వా సులకు రుణపడి ఉంటామన్నారు. రానున్న ఎన్ని కల్లో తమ పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే పెండింగ్ పనులను త్వరిత గతిన పూర్తిచేస్తా మని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నారాయన దంపతులను స్ధానిక కార్యకర్తలు,నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అలాగే స్ధానికంగా ఉన్న అమ్మవారి గుడిలో నారాయణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గా దేవిగా దర్శనమిచ్చిన శ్రీ మహాలక్ష్మీ దేవి



రాపూరు,అక్టోబరు22ప్రబాతవార్త మండల కేంద్రమైన రాపూరుకు సమీపంలోని మద్దెలమడుగు వాగు వద్ద వున్న శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు,శ్రీశ్రీశ్రీఅయ్యప్ప స్వామి వారి ఆలయంలో వెలసి వున్న శ్రీ మహాలక్ష్మీ దేవి శరన్నవరాత్రోత్స వాలలో 8వ రోజైన ఆదివారంశ్రీ కనక దుర్గా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్బంగా ఉదయం ఆలయంలో అమ్మవారి మూలమూర్తికిఅభిషేకం, నూతన వస్త్రాల సమర్పణ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి కుంకుమార్చన, లలితాసహస్త్రనామ పారయణ,పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలను ఆందజేశారు.

## వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవికి శ్రీ దుర్గాదేవి అలంకారం



రాపూరు,అక్టోబరు22ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరులో వున్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవికి శరన్నవరాత్రోత్స వాలలో భాగంగా8వ రోజైన ఆదివారం శ్రీ దుర్గా దేవి అలంకారం నిర్వహించారు.ఉదయం అమ్మవారి ఆలయంలో శ్రీ సూక్త అభిషేకం,శ్రీ వాసవీ అష్టోత్తర సహస్త్రనామార్చన, త్రిశతి, దేవి ఖడ్గమాల పారాయణం నిర్వహించారు. సాయంత్రం అర్యవైశ్యమహిళా మండలి అధ్వర్యంలో బోమ్మల కోలువులో పూజలు, కుంకుమార్చన, లలితా సహస్త్రనామ పారాయణ నిర్వహించిభక్తులకు తీర్ధ ప్రసాదాలను ఆందజేశారు.శ్రీ దుర్గా దేవి అలంకారంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవిని భక్తులు దర్శించుకోని పూజలు నిర్వహించారు. మద్యాహ్నం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మహిషాసురమర్ధిని అలంకారంలో అమ్మవారు

**కోవూరు, అక్టోబరు 22 ప్రభాతవార్త** : కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారి శరన్నవరాత్రులు సాంప్రదాయబద్దంగా సాగుతున్నాయి. ఆదివారం అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు అవధానం నందకిషోర్ స్వామి మాన్యాసపూరక రుద్రాభిషేకం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులచే ఆలయ ప్రాంగణంలో లలితా సహస్రనామ పారాయణం ఘనంగా నిర్వహించారు. అమ్మవారు ఆదివారం మహిషాసురమర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పాదర్తి రామకోటయ్య-శంకరమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులువ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎస్ రమేష్‌బాబు, అనిల్‌కుమార్, నవీన్, మెంటా రమేష్, ఒగ్గు హరి, భక్తులు ఉన్నారు.

## యువతలో దేశభక్తి, కలిగించేందుకు ఆర్.ఎస్.ఎస్ కృషి



**జలదంకి,అక్టోబర్21,ప్రభాతవార్తః** యువతలో దేశభక్తి,దర్మంపట్ల ఆశక్తి కలిగించి వారిని సన్మార్గంలో పయనించేందుకు ఆర్.ఎస్.ఎస్ కృషిచేస్తుందని ఆర్.ఎస్.ఎస్ జిల్లా ప్రచారక్ హనుమంతు పేర్కొన్నారు.స్తానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో గత వారంరోజులుగ విద్యార్ధులలో దేశభక్తి పెంపొందించేందుకు ప్రధమవర్ష శిక్షణాతరగతులు నిర్వహించారు.చివరిరోజు ఆదివారం ఆయన పాల్గొని దేశభక్తి ఔన్నత్యాన్ని గూర్చి విశదీకరించారు.అంతేకాకుండ విద్యార్ధుఉ క్రమశిక్షణ,శారీరక,మానసికంగ దృఢంగ వుండేందుకు కరాటె,కర్రసాము,యోగ వంటి వాటిలో కదలరూప శిక్షణనిచ్చారు.స్వయం సేవకులకు పలువిదాలుగ మార్గదర్శకం చేసేందుకు పదిమంది వరకు జిల్లా శిక్షకులు ఇందులో పాల్గొన్నారు. ఈక్యాక్రమంలో ముఖ్యఅతిది రామాల చెంచురెడ్డి, కార్యనిర్వాహకుడు ప్రళయకావేరి శ్రీనివాసులు,జిలా సహకా ర్యవర్గ సభ్యులు టంగుటూరి బాలమురళి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష కుంకుమార్చన



**కోవూరు,అక్టోబర్22 ప్రభాతవార్త** : కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కనకదుర్గాదేవి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్స వాల్లో భాగంగా ఆదివారం ప్రాత:కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో సుగంధద్రవ్య సహిత పంచామృతాభిషేక కార్యక్రమాలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఆల్లూరు కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి సతీమణి సుశీలమ్మ వ్యవహరించారు.

## ఆకట్టుకున్న బొమ్మల కొలువు



**కోవూరు,అక్టోబర్22 ప్రభాతవార్త** : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్స వాల సందర్భంగా ఆలయంలో ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో బొమ్మల కొలువు కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ బొమ్మల కొలువు హాజరైన భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.

## వైభవంగా నూతన శిలావిగ్రహాల గ్రామోత్సవం



**కోవూరు,అక్టోబర్22 ప్రభాతవార్త** : కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో స్వామివార్ల పున: ప్రతిష్ట మహాకుంభాభిషేక మహోత్స వాల్లో భాగంగా ఆదివారం నూతన శిలా విగ్రహాలు, శిఖర కలశాలను ట్రాక్టర్‌లో ఏర్పాటు చేసి అత్యంత వైభవంగా గ్రామోత్స ం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ గ్రామోత్స వంలో మహిళా భక్తులు శ్రీరామ సంకీర్తనలు చేస్తూ పురవీధుల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు , కృష్ణమాచార్యులు, భక్తులు ఉన్నారు.

## నాసిరకంగా ట్రాన్స్‌కో దిమ్మె నిర్మాణం



**కోవూరు,అక్టోబర్22 ప్రభాతవార్త** : ఇటీవల కాలంలో ట్రాన్స్‌కో శాఖకు సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసేందుకు దిమ్మెలు ఏర్పాటు చేశారు. అయితే ఈ నిర్మాణాలపై సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పనులు పొందిన కాంట్రాక్టర్ తమ ఇష్టానుసారంగా నాసిరకంగా నిర్మాణాలు చేస్తున్నారు. దీంతో ఎంతో కాలంగా మన్నికగా ఉండాల్సిన ఈ దిమ్మెలు వర్షాలు కురిసినప్పుడు తడిసి పడిపోయే పరిస్థితి నెలకొంది. ఇటీవల స్థానిక కొత్తూరు రోడ్డు ప్రాంతంలో కూడా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన దిమ్మె వర్షాలకు నేల కూలిపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు దిమ్మె నిర్మాణాలను పటిష్టంగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఘనంగా గంగమ్మ జాతర



**ఉదయగిరి,అక్టోబర్22,ప్రభాతవార్త** : ఉదయగిరి మండలంలోని యాదవపాలెంలో గంగమ్మ జాతరను ఆదివారం యాదవుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్ధానిక యాదవపాలెం నుండి పురుషులు,మహిళలు బ్యాండ్ బాజాలతో ఊరేగింపుగా బయలుదేరి స్ధానిక ఆనకట్టలోని గంగమ్మ ఆలయం వద్దకు చేరుకున్నారు.అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించిన అనంతరం పూజలు చేశారు.ఆలయం చుట్టూ మహిళలు కడవలతో స్వాగతిస్తూ అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి వర్షాలు లేని కారణంగా తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్న మేము పురాతన ఆచారం ప్రకారం కప్పలుక పెళ్లిలు జరిపించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు,చుట్టుపక్కల అధిక సంఖ్యలో పాల్గొని సహపంతి భోజనాలు నిర్వహించారు.

## గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం



**నెల్లూరు అక్టోబర్ 22, ప్రభాతవార్త-వైద్యం** : తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేద్దామని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని బాలాజీనగర్‌లోని 15వ డివిజనులో మాజీ కార్పొరేటర్ అంచూరు జానకి, అంచూరు శ్రీనివాసులునాయుడులు నూతన టీడీపీ కార్యాలయ ప్రారంభోత్స వానికి ముఖ్యఅతిధులుగా విచ్చేసి, కార్యాలయాన్ని ప్రారంభించారు. పొంగూరు నారాయణ, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు టీడీపీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆ డివిజను నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న 2024లో సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ భారీ విజయానికి ప్రతిఒక్కరు కష్టపడి పనిచేయాలని, చంద్రబాబునాయుడు బయటకు వచ్చేంత వరకు తామందరం ఆయనకు అండగా ఉండాలని సూచించారు.

## కెమికల్‌ఫ్యాక్టరీ తప్పిన పెను ప్రమాదం



**వింజమూరు,అక్టోబర్22,ప్రభాతవార్త** :వింజమూరు మండలం చంద్రపడియలోని వెంకటనారాయణ యాక్టివ్ ఇంగ్రిడియన్స్ ఫ్యాక్టరీ లో శనివారం రాత్రి నిల్వ ఉన్న హెచ్‌ఎన్‌ఒ-3 రసాయనం డ్రమ్ వత్తిడికి గురై పేలిపోయింది. పెద్ద శబ్ధం రావడంతో కార్మికులు ఆందోళనకు గురయ్యారు. ఆసమయంలో ఆ బ్లాక్‌లో సిబ్బంది భోజనంకొరకు వెళ్ళడంతో పెను ప్రమాదం తప్పింది. ఆ కెమికల్ వాసన పీల్చి ఇద్దరు కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. వారిని వైద్యంకోసం ప్రవేటు వైద్యశాలకు తరలించారు. రసాయనం లీక్ అయి ఫ్యాక్టరీ నుంచి పొగ, దుర్వాసన పరిసర గ్రామాలకు వ్యాపించడంతో ఫ్యాక్టరీ వద్దకు సమీపంలోని చంద్రడియ, దూబగుంట వాసులు పెద్ద ఎత్తున చేరుకొని ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ కోటిరెడ్డి తన సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్ళి గ్రామస్తులతో మాట్లాడి శాంతింపచేశారు. ఈసంఘటనపై దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు. కర్మాగారంలో కార్మికులకు ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు లేవన్నారు. గతంలో కెమికల్ ఫ్యాక్టరీ పలు ప్రమాదాలు జరిగి సుమారు 5మంది మృత్యువాత పడ్డారని, 10మంది గాయాలపాలయ్యారన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు ఫ్యాక్టరీని సందర్శించి నిబంధనల మేరకు నడపాలని ఎస్‌ఐ తెలిపారు.

## మహోన్నతుడు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**తోటపల్లిగూడూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త** : రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత బాబా సాహెబ్ అంబేద్కర్ మహోన్నత వ్యక్తిగా నెల్లూరు జడ్పీసీఈఓ చిరంజీవి పేర్కొన్నారు. ఆదివారం తోటపల్లిగూడూరు మండలంలోని చెన్నపల్లిపాలెం గ్రామంలో హరిజనవాడలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. చింతా దేవప్రసాద్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బీఎస్ శరత్‌బాబు సబ్ రిజిస్ట్రార్ గోపాల్, న్యాయవాది ఈదూరు భాస్కరయ్య, శ్రీపతి రాము, కైలాసం రాజా, స్థానికదళిత నేతలు పాల్గొన్నారు. తొలుత మహాలక్ష్మీపురం కూడలి నుంచి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహంతో నిర్వహించిన ర్యాలీ ఆకర్షణగా నిలిచింది.

## అంకాళ పరమేశ్వరీ దేవికి శ్రీ దుర్గా దేవి అలంకారం



వేపినాపి(రాపూరు),అక్టోబరు22ప్రభాతవార్త భక్తుల కోంగు బంగారంగా విరాజిల్లుతున్న రాపూరు మండలంలోని వేపినాపి గ్రామ దేవత శ్రీ అంకాళ పరమేశ్వరీ దేవికి నిర్వహిస్తున్న శరన్నవంత్రోత్స వాలలో బాగంగా 8వ రోజైన ఆదివారం అమ్మవారికి శ్రీ దుర్గా దేవి గా అలంకారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజాలు, నూతన వస్త్రాల సమర్ఫణ,పూలంగిసేవ నిర్వహించారు.అనంతరం అమ్మవారికి శ్రీ సరస్వతీ దేవి అలంకారం చేశారు. మద్యాహ్నం నెల్లూరు రిషీ ఈవెంట్స్ వారిచే గోప్ప పాట కచ్చేరీ, నృత్య ప్రదర్శన నిర్వహించారు. సాయంత్రంఅమ్మవారికి ప్రత్యేక పూజలు,భజనలు నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమంనిర్వహించారు.ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పాపకన్ను వేణుగోపాల రెడ్డి దంపతులు, పాపకన్ను మధుసూధన్ రెడ్డి దంపతులు,పాపకన్ను దయాకర్ రెడ్డిలు అమ్మవారి పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారపర్య అర్చక స్వామి బట్టేపాటి రాజా స్వామి, విశ్రాంత ఉపాధ్యాయుడు వరదబండి వెంకటసుబ్బారెడ్డి, తిరిపాలయ్య తదితరులున్నారు

## నేడు కొండబిట్రగుంటలో పారువేట ఉత్సవం పునఃప్రారంభం

**బిట్రగుంట, అక్టోబరు 22 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో దసరా ఉత్సవాల సందర్భంగా ఈ నెల 23వ తేదిన పారువేట ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణలు తెలిపారు. ఈ ఉత్సవాన్ని 40 సంవత్సరాల క్రిందట నిలిపివేయడం జరిగిందని తిరిగి ఈ ఉత్సవాన్ని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సారధ్యంలో పారువేట మండపానికి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసి దీన్ని పునఃప్రారంభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కావున సోమవారం సాయంత్రం 4 గంటలకు జరిగే ఈ ఉత్సవంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. పారువేట ఉత్సవ పునఃప్రారంభానికి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ అంకాళమ్మ తల్లి సన్నిధిలో టిడిపినేతలు



**సీతారామపురం అక్టోబర్ 22 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని బసినేనిపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ అంకాళమ్మ తల్లి అమ్మవారి పొంగళ్ళు సందర్భంగా ఆదివారం ఉదయగిరి మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పొన్నుబోయిన చెంచలబాబుయాదవ్ ,కాకర్ల చారిటబుల్ ట్రస్టు అధినేత కాకర్ల సురేష్‌లు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. చింతం పెద్ద సుబ్బారెడ్డి, బసిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, కల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి, చింతంరెడ్డి తిరపతిరెడ్డి, బసిరెడ్డి ఆనంద్‌రెడ్డి, తోకల కొండారెడ్డి, దప్పుగుంట బుజ్జయ్య, గ్రామస్తులు పాల్గోన్నారు.

## కోలహలంగా బొమ్మల కొలువు



**బుచ్చి అక్టోబర్ 22 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పెద్దూరు కోనేటిమిట్ట వీధిలో నేల నూతల శ్రీదర్,శైలజా ఇంట్లో దసరా నవరాత్రుల సందర్భంగా బొమ్మల కొలువును ఏటా నిర్వహించినట్లు ఈ సంవత్సరం కూడా నిర్వహించారు. ఈ బొమ్మల కొలువు ద్వారా నేటి తరానికి దేవి ,దేవతలు,పశు,పక్షాదులు,జంతువుల బొమ్మలను చక్కగా అలకరించి ప్రస్తుత తరానికి సంస్కృతిని పరిసరాలను గౌరవించడం ఆదరించడం నేర్ప దానికి ఈ బొమ్మల కొలువు ఎంతో ఉపయోగపడు తుం దని అన్నారు.శరన్నవరాత్రిలు సందర్భంగా ప్రతి రోజు ముత్తైదువులు వచ్చి లలితాపారాయణ, దైవభక్తి పాటలు, పాడుతు ఇరుగుపొరుగు వారి యోగక్షే మాలు తెలుసుకుంటు సంతోషంగా అనందంగా గడపడమే బొమ్మల కొలువు ఉద్దేశమని వారు తెలిపారు.
లో పాల్గొని మొక్కుబడిలో భాగంగా పొంగళ్లు సమర్పించుకున్నారు.

## అనారోగ్యవంతులకు కాకర్ల ఆర్దికసహాయం



**సీతారామపురం అక్టోబర్ 22 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని ఉన్నంరాజుపల్లె గ్రామంలో అనారోగ్య కారణాల వల్ల బాధపడుతున్న రోగులను ఆదివారం కాకర్ల చారిటబుల్ ట్రస్టు అధినేత ,ఉదయగిరి నియోజకవర్గ టిడిపినాయకులు కాకర్ల సురేష్ వారిని కలిసి పరామర్శించి ఆర్దిక సహాయం చేశారు.పక్షవాతంతో బాదపడుతున్న కప్పా పెద్ద వెంకటసుబ్బరాజు తలసేమ్యా వ్యాధితోబాదపడుతున తరికొండ వినయ్‌కుమార్‌రాజు,కిడ్ని సమస్యతోబాదపడుతున్న ఓంకారం శివకుమార్ ,ఆరోగ్య సమస్యలతో బాదపడుతున్న ఓంకారం పెదవెంకటమ్మను పరామర్శించి దైర్యం చెప్పి అందరికి తక్షణ ఆర్దిక సహాయాన్ని ఆయన అందజేశారు.అనంతరం మండలంలోని పడమటిరొంపిదొడ్ల గ్రామంలో రైతు సమస్యల గురించి రోజు వారి వ్యవసాయ కూలీలు పడుతున్న కష్టాల గురించి ఆదివారం కాకర్ల సురేష్ రైతులతో మాట్లాడుతు విషయాలను తెలుసుకున్నారు.అనంతరం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అయిన తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు ఉజ్జర్ల మోహన్‌రెడ్డి పరామర్శించిన యోగక్షేమాలు తెలుసుకున్నారు. అదే గ్రామంలో అంగవైకల్యంతో బాధపడుతున్న జక్కల బాలకృష్ణయ్యను పరామర్శించి దైర్యం చెప్పి ఆర్దిక సహాయం అందజేశారు.ఈకార్యక్రమంలో చింతం పెద్దసుబ్బారెడ్డి,బసిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, కల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి,చింతంరెడ్డి తిరుపతిరెడ్డి, బసిరెడ్డి ఆనంద్‌రెడ్డి,తోకల కొండారెడ్డి, కాప్ప బాబురాజు, కల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి,కల్లూరు జయరామిరెడ్డి, మాజీ ఎంపిటిసి గోవిందునాగయ్య, బసిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, దప్పుగుంట బుజ్జయ్య,గ్రామస్తులు పాల్గోన్నారు.

## పార్టీలో చేరినవారికి తగు ప్రాధాన్యత..ఎమ్మెల్యే



**నెల్లూరు అక్టోబర్ 22, ప్రభాతవార్త-వైద్యం** ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో చేరుతున్న వ్యక్తి ఒక్కరు తగు ప్రాధాన్యతను కల్పిస్తానని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేశాడు. ఆదివారం రూరల్ నియోజకవర్గంలోని 32 డివిజనుకు చెందిన షేక్ ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో సుమారు 500మంది శ్రీధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి వారందరికీ పార్టీల కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు టీడీపీ వైపు ఆకర్షితులు అవుతున్నారని, ప్రతి కార్యకర్త ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు. రూరల్‌లో ప్రతిఒక్కరు వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి చంద్రబాబు సీఎం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నావూరు శైలేంద్రబాబు, మన్నేపల్లి రఘు, తోట సునీల్, గోపి, పట్నం అరుణమ్మ, అఫ్జల్, శ్రీకుమార్, జహీర్, బాపూజీ, కలీం, శీనయ్య, తేజ, ప్రసాద్, నసీమ, కామాక్షి, ఫయాజ్, మస్తాన్, జిలాని, విద్య, వాసు, పెంచలయ్య, రవి, మస్తాన్, నాగు, జిలాని, జమీర్, ఖలీల్, రఫీ, నాగూర్‌బాషా, ప్రమీల, అమ్ములు, శంషు, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడుకి ఆర్థిక సహాయం చేసిన పసుపులేటి సుధాకర్



బిట్రగుంట, అక్టోబరు 22 ప్రభాతవార్త బోగోలు మండలం అక్కరాజువారి కండ్రిక గ్రామానికి చెందిన శేషం జానకిరామయ్య గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఇంటికే పరిమితమయ్యాడు. రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబం వారిది. ఇంటి యజమాని అనారోగ్యంతో బాధపడుతూ ఇంటికి పరిమితం కావడంతో కుటుంబ పోషణ కష్టతరమైంది. జానకిరామయ్య పరిస్థితిని పసుపులేటి సుధాకర్ దృష్టికి గ్రామస్తులు తీసుకొచ్చారు. స్పందించిన పసుపులేటి పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు, గుర్రం వెంకటేశ్వర్లు, ఇజ్రాయిల్‌లు పాల్గొన్నారు.

## ముందర పొట్టెమ్మ తల్లిని దర్శించుకున్న కావ్య కృష్ణారెడ్డి



**కావలి రూరల్, అక్టోబరు 22 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం సమీపంలో వేంచేసి యున్న శ్రీ ముందర పొట్టెమ్మ అమ్మవారిని కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. కావలి బుడమగుంట గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పులిమి భాస్కర్‌రెడ్డి పొంగళ్ల కార్యక్రమంలో కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో కావలి శ్రీ శ్రీనివాస భజన మండలి కోలాట ప్రదర్శన



**కావలి, అక్టోబరు 22 ప్రభాతవార్త** కావలికి చెందిన పెంటెల ఉమారాణి ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాస భజన మండలి కోలాట బృందం తిరుమలలో నిర్వహించిన శ్రీవారి బ్రహ్మోత్సవాలలో నాట్య ప్రదర్శన నిర్వ హించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి కేవలం ఈ నాట్య ప్రదర్శన మాత్రమే జరగడం విశేషం. శ్రీ వేంకటేశ్వరస్వామి తిరు వీధులలో ఊరేగింపుగా వెళ్తుండగా స్వామి వారు ముందు ఈ కోలాట నాట్య ప్రదర్శన నిర్వహించారు. లక్షలాది మంది తిలకిస్తుండగా వారు నిర్వహించిన కోలాట నాట్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. కావలి నుండి సుమారు 30 మంది మహిళలు వెళ్లి ఈ ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా బృందంలోని మహిళలు మాట్లాడారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో కోలాటం చేయడానికి అవకాశం కల్పించాలని కావలి ఎయంసి డైరెక్టర్ తిరివీధి ప్రసాద్‌ని అడిగామని తెలిపారు.ఆయన కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో మాట్లాడారని తెలిపారు. ఎమ్మెల్యే టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డితో మాట్లాడి మాకు అవకాశం కల్పించారని తెలిపారు. మాకు అవకాశం కల్పించిన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి, తిరివీధి ప్రసాద్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో తాము కోలాటం చేయడం మా అదృష్టమని తెలిపారు.

## ధర్మాన్ని స్థాపించడమే విజయదశమి ఉద్దేశ్యం



**నెల్లూరు అక్టోబర్ 22, ప్రభాతవార్త-వైద్యం** ధర్మాన్ని స్థాపించడమే ఈ విజయదశమి పండుగ ప్రధాన ఉద్దేశ్య మని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని హంనాథపురంలో ఉన్న అబ్దుల్‌అజీజ్ నివాసంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలు ప్రజ లు విజయదశమి పండుగ సందర్భంగా అందరు సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆయన ఆకాంక్షిస్తూ, శుభా కాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయదశమి పండుగ కులాలు, మ తాలకు సంబంధించిన పండుగ కాదని, విజయదశమి పండుగ మానవత్వానికి సంబంధించిన పండు గన్నారు. ధర్మా న్ని స్థాపించడం కోసం ఆనాడు అధర్మాన్ని దుర్గామాత మహిషాసురుడిని వధించిందన్నారు. పండుగలన్నీ మనకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ అందరు కలిసికట్టుగా బాధ్యతగా పోరాడాల్సి న ఉం దన్నారు. రాష్ట్రంలో పాలన బాగోలేక అందరూ అన్యాయాలకు, అక్రమాలకు గురి అవుతున్నారని, వాటిని ప్రశ్నించడం ప్రతిఒక్కరి బాధ్యతని వాటిపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

## అక్రమ తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్తులు



**సైదాపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త** మండల పరిధిలోని రాగనరామాపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్న యంత్రాలను స్థానిక ప్రజలు ఆదివారం అడ్డుకున్నారు. స్థానికుల వివరాల మేరకు ఆదివారం తెల్లవారు జామున ప్రభుత్వ భూముల్లో శబ్దాలు రావడంతో వెంటనే గ్రామస్తులు, మహిళలు శబ్దం వస్తున్న ప్రదేశానికి వెళ్లి చూడగా.. స్థానికంగా ఉన్న కొంతమంది వ్యక్తులు బయటి వారితో చేతులు కలిపి ఎటువంటి అనుమతులు లేకుండా రెండు జేసీబీ 205 మిషన్‌లతో తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తుండటంతో వెంటనే అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. దీంతో స్థానిక పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించడం జరిగిందని స్థానికులు తెలిపారు. అయితే ఓ దశలో స్థానికులకు, అక్రమార్కులకు ఇరువురికి వివాదం చోటుచేసుకుని ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారని తెలుస్తోంది. అక్రమ తవ్వకాలు నిర్వహిస్తున్న రెండు జేసీబీ 205 మిషన్‌లను వాటికి సంబంధించిన రెండు ట్రాలీలను అధికారులు స్వాధీనం చేసుకుని అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. అయితే రాజకీయ నాయకులు వాహనాలను విడిచిపెట్టాలని అధికారులపై ఒత్తిళ్లు తెస్తున్నారనే సమాచారం.

## రియాజ్‌ను పరామర్శించిన కాకర్ల



**ఉదయగిరి, అక్టోబర్22, ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని పట్టణంలో కాకార్ల చాటిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ పర్యటించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ముస్లిం మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్.రియాజ్‌కు యాక్సిడెంట్ అయ్యి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించారు.ఆయన యోగక్షేమాలు తెలుసుకుని ధైర్యంగా ఉండాలని కోరారు.అనంతరం ఉదయగిరి పారిశుద్ధ్య కార్మికులతో ఇష్టాగోష్టి నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను,కష్టాలను తెలుసుకుని దసరా కానుకగా 20వేల రూపాయలను వారికి సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో కాకార్ల సురేష్ వెంట మధురెడ్డి,మాలకొండయ్య, తాతయ్య,జల్సా యాదవ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు విస్తరించిన ఫైబర్‌నెట్ కనెక్షన్



ఉదయగిరి,అక్టోబర్22,ప్రభాతవార్త ఉదయగిరి మండల పరిధిలోని గ్రామాలకు ఇంటర్నెట్ అందించే ఉద్దేశంలో ఫైబర్ నెట్ కనెక్షన్‌ను భారతీయ టెలికాం సంస్థ పనులను వేగవంతం చేసింది.బిఎస్ఎన్ఎల్ అధికారులు మాట్లాడుతూ అతి త్వరలోనే గ్రామంలోని ప్రతి ఇంటికి నాణ్యమైన,చవకైన ఇంటర్నెట్‌ను అందించి సాంకేతికంగా ప్రజల అవసరాలను తీర్చే విధంగా తమ సంస్థ పనిచేస్తుందని తెలిపారు.దేశంలోని ఏ నెట్‌వర్క్ సంస్థ అందించని తక్కువ రేట్లకు విద్యార్థులకు నెట్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.

## ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేసిన అపుస్మా నాయకులు



**నెల్లూరు, అక్టోబరు22 ప్రభాతవార్త-విద్య** జిల్లాలో ప్రయివేట్ పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని కోరుతు ఆదివారం అపుస్మా నాయకులు తూర్పు రాయలసీయ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖ ర్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ విద్యాశాఖ ఆర్‌జేడీ, డిఈఓలతో మాట్లాడి సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు నూతనంగా ఏర్పాటుచేసిన పాఠశాలలు మాత్రమే ఆన్‌లైన్ ధరఖాస్తు చేసుకోవాలని, పాతపాఠశాలలవారు మాన్యువల్‌గా ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అలాగే మూడు సంవత్సరాలు గుర్తింపు కలిగిన పాఠశాలలకు 5 ఏళ్లు పొడిగించేందుకు చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. పరీక్షా ఫీజులు 6నుండి 10వ తరగతి విద్యార్థులకు రూ.150 చేయ్యాలని ప్రభుతా ్వన్ని కోరటం జరుగు తుందన్నారు.అపుస్మా జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీదర్, కార్యదర్శి హరిబాబు, కందుకూరు అధ్యక్షులు కృష్ణమూర్తి, కోవూరు కార్యదర్శి మున్నా, కోవూరు కోశాధికారి రాధిక, పి.శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూరల్‌లో అభివృద్ధి శిలాఫలకాలకే పరిమితం



**నెల్లూరు, అక్టోబరు22 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి కేవలం వైకాపా నాయకులు వేసిని శిలాఫలకాలకే పరిమితం అవుతుందని, ఆయా పనులు ఎప్పుడు కార్యరూరం దాల్చుతుంతో అర్థంకాక ప్రజలు అయోమయంలో పడిపోయారని జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. నెలూరు రూరల్‌లో అభివృద్ధి కుంటుపడటాన్ని నిరశిస్తూ ఆయన ఆదివారం స్థానిక కందమూరు జంక్షన్‌లో వైకాపా నాయకులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఏర్పాటుచేసిన శిలాపలకం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు ఎంపీ ఆదాల రూరల్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటినుండి రూరల్‌లో శిలాఫలకాల జోరు పెరిగిందన్నారు. శిలఫలకాలు వేసినంత వేగంగా పనులు జరుగక పోవటం విచారకరమన్నారు. దీంతో ఈ శిలాఫలకాలు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయని ఏద్దేవా చేశారు. ఎన్నికలు దగ్గర పడటంతో కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తునా ్నమంటూ వైకాపా నాయకులు ఆర్భాటపు ప్రచారాలు చేస్తు న్నారని కావి వాస_వానికి కార్పోరేషన్ విలీన గ్రామాలు, శివారు ప్రాంతాల్లో 80శాతం మేర సరైన రోడ్డు సదుపాయాలు లేవన్నారు. శ్రామిక్‌నగర్, వైఎస్ఆర్ నగర్స్‌లో పరిస్థితి దారుణంగా ఉందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి చేసేందుకు గ్రామ నిధులు మంజూరు లేకుండా పోయిందని, పంచాయితీ అసలు ఉన్నట్లా లేనట్లా అని ప్రశి ్నంచారు. జిల్లా మొత్తంలో ఇసుక, గ్రావెల్, మైనింగ్స్‌న అక్రమంగా తవ్వి కోట్లు వెనుకేసు కుంటున్నారని దీనిని అరికట్టాలని అధికారులకు అనేకమార్లు విన్నవించినా పట్టింకుకునే నాధుడే కరువైయ్యా రన్నారు. ఎంపీగా అవినీతిని అరికట్టి గ్రామాలకు నిధులు అందిచాల్సి న భాధ్యత ఆదాలపై ఉందని, ఇప్పటికైనా శిలాపలకాలను వేయటం మాని అభివృద్ధికై పాటుపడాలన్నారు. లేకుంటే తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని చేపతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌గౌడ్, వర్షన్, కేశవ, మౌనిష్, కందమూరు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మనకు ఎందుకు కావాలి



**ఉదయగిరి, అక్టోబర్22, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని టిటిడి దేవస్థానం నిర్వహిస్తున్న వైనాట్ జగన్( జగన్ మనకు ఎందుకు కావాలి) అనే కార్యక్రమాన్ని స్థానిక వైసీపీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల ఖాజా ఉద్దీన్,మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి వైసీపీ క్యాడర్,సచివాలయ కన్వీనర్లు,వాలంటీర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గాజుల ఖాజా ఉద్దీన్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పెట్టిన ప్రతి పథకం ప్రజలకు వందకి వందశాతం మేలు చేకూర్చే విధంగా ఉందని తెలిపారు.విద్య,వైద్యం,రైతునేస్తం,జగనన్న తోడు,కాపునేస్తం,ఇలా అనేక రకాల పథకాలను ప్రతి సామాజిక వర్గానికి ఆర్థిక స్వలంభన చేకూర్చే విధంగా పెట్టడం జరిగిందని తెలిపారు.రాష్ట్రంలో పేదవాడికి తోడు జగన్ ప్రభుత్వం అనే నినాదంతో ముందుకు వెళ్తూ మానిఫెస్టోలో ప్రకటించిన వాటికంటే ఎన్నో రెట్లు అధికంగా ప్రయోజనాలు చేకూర్చారని తెలిపారు.కాబట్టి ఈ కార్యక్రమాలన్నీ సజావుగా,సంపూర్తిగా జరగాలంటే మరలా వైయస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రిని చేసుకోవాల్సి న బాధ్యత మన అందరిపై ఉందని వచ్చిన వాలంటీర్లకు,సచివాలయ కన్వీనర్లకు దిశానిర్దేశం చేశారు.కానీ ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొంతమంది నాయకులు తమకు ముందస్తు సమాచారం లేకున్నా పార్టీ మీద,ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిమీద,ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డి మీద అభిమానంతో పిలవకపోయినా ఈ కార్యక్రమానికి వచ్చామని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.2024ఎన్నికల్లో ఉదయగిరి నుండి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సి న బాధ్యత ఉందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు,అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముందర పొట్టెమ్మ పొంగళ్ళలో పాల్గొన్న మాలేపాటి



కావలి రూరల్, అక్టోబరు 22 ప్రభాతవార్త కావలి బుడమగుంట గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు పులిమి భాస్కర్‌రెడ్డి కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం సమీపాన వేంచేసియున్న శ్రీ ముందర పొట్టెమ్మ తల్లికి ఆదివారం పొంగళ్ళ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొన్నారు.మాలేపాటి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి నాయకులు పోతుగంటి శ్రీకాంత్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొలం వివాదం- ఇరువర్గాల మధ్య ఘర్షణ

బుచ్చి అక్టోబర్ 22 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మినగల్లు గ్రామంలో పొలం వివాదమై ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్నారు.ఈ సంఘటనలో ఆళ్లసుబ్బారెడ్డి అనే వ్యక్తికి తీవ్రగాయాలు కాగా నెల్లూరుకి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఆళ్లసుబ్బారెడ్డి వర్గీయులు,బోర్రురాము వర్గీయులు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు.సిఐ రామారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## 4లక్షలతో అంకమ్మతల్లి ఆలయ అభివృద్ధి



వింజమూరు, అక్టోబర్22,ప్రభాతవార్త : విం జమూరులోని అంకమ్మతోపులో వెలసియున్న శ్రీ అంకాలమ్మతల్లి ఆలయ అభివృద్ధికి భవి నిశెట్టి జ్ఞానేశ్వర్-ప్రతిమ దంపతులు , కుమా ర్తె దర్శిక , సోదరుడు సాయిరాం, వేణు మా ధవరావ్-శ్రీలక్ష్మిలు 4లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ తమ ఇష్టదైవమైన అంకాలమ్మతల్లికి మొక్కు తీర్చుకు న్నా మ న్నారు. అమ్మవారి కృపా కటాక్షాలతో తమ కుటుంబ సభ్యులు ఆర్థికంగా స్థిరపడ్డా మన్నా రు. ఇందులో భాగంగా ఆలయానికి నాలుగువైపుల వర్షం, ఎండకు భక్తులకు ఇబ్బంది పడకుండా సౌక ర్యంగా ఉండేందుకు అధునాతనమైన రేకులను వేసేందుకు, సిమెంటు బల్లలను ఏర్పాటు చేసేందుకు ఈ విరాళాన్ని అందజేశామన్నారు. భవిష్యత్తులో అభివృద్ధి కార్యక్రమాలకు తమ సహకారం అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నేతలు గంగిశెట్టి హజరత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రప్రభ వాహనంపైమలయప్పస్వామి



వింజమూరు, అక్టోబర్22, ప్రభాతవార్త :వింజమూరులోని తిరుమలానగర్‌లో వేంచేసియున్న శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా ఆది వారం ఆలయంలో స్వామివారికి సుప్రభాతసేవ, సహస్ర నామార్చన, మహానై వేద్యం, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. సాయంత్రం చంద్ర ప్రభ వాహనంపై స్వామి వారు శ్రీ మలయప్ప స్వామి అవ తారంలో భక్తులకు దర్శనమి చ్చారు. కార్యక్రమా లను ఆలయ ధర్మకర్తల మండలిసభ్యులు కాసా రవీంద్రరెడ్డి, కాసా రఘు నా థరెడ్డిలు పర్యవేక్షించారు. ఉభయకర్తలుగా కొంపల్లి రమేష్- సుభాషిణి, గంగ పట్ల తిరుపతయ్య,సంక్రాంతి రత్నం-లక్ష్మి, కదిరి వెంకట రత్నం-సురేష్‌బాబు, ఏల్చూరు సంజయ్, ఏల్చూరు సతీష్‌కుమార్-లక్ష్మీతులసి లు వ్యవహరించారు.

## బృందావనంలో రథోత్సవం, అశ్వవాహనం



**కావలి, అక్టోబరు 22 ప్రభాతవార్త** కావలి బృందావనం హౌసింగ్ కాలనీలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం స్వామి వారికి రథోత్స వం, అశ్వవాహన ఉత్స వాల్ని భక్తులు దర్శించుకొని తరించారు. ప్రతి రోజు సాయంత్రం స్వామి వారి ఊంజల్ సేవను భక్తులు తిలకించారు. ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరాంమాల్యాద్రి, ఉపాధ్యక్షులు రాజా రమణయ్య, జివి, బొగ్గవరపు వెంకట సత్యనారాయణ, అమరా నాగేశ్వరరావు, బచ్చు వీరాస్వామి, ఏడుకొండలు, కాలనీ యువకులు పాల్గొని భక్తులకు సౌకర్యాలు కల్పించారు.






















## కావలి శివాలయంలో మహిషాసుర మర్ధిని అలంకారం

**కావలి, అక్టోబరు 22 ప్రభాతవార్త** కావలి శ్రీ దుర్గాభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆల యంలో నవరాత్రోత్స వాలలో భాగంగా ఆదివారం మహిషాసురమర్ధిని (మహాకాళి) అలంకారాన్ని భక్తులు దర్శించుకు న్నారు. ఉదయం నుంచి రాత్రి దాకా విశేష పూజలు, హోమ పూజలు నిర్వ హించారు. ఆలయ వంశ పారంపర్య ప్రధాన అర్చకులు ఎ.ఆర్.ఎస్.శశిధర్‌గురుకుల్ విశేష పూజలు నిర్వహించి భక్తులకు సౌకర్యాలు కల్పించారు.













## స్ట్రోక్ కనెక్ట్ యాప్‌ని ప్రారంభించిన శ్రీరామ్ సతీష్



**నెల్లూరు అక్టోబర్ 22, ప్రభాతవార్త-వైద్యం** బిందుమీనన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ న్యూరాలజిస్ట్, బిందుమీనన్ ఫౌండేషన్, హాస్పిటల్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ బిందుమీనన్ ఫౌండేషన్ 10ఏళ్ళు పూర్తి చేసుకున్న తరుణంలో ఆమె నూతనంగా న్యూరో సంబంధిత రోగుల కోసం స్ట్రోక్ కనెక్ట్ అనే నూతన యాప్‌ని తయారు చేసింది. ఆ యాప్‌ని ఆదివారం రామ్మూర్తినగర్‌లో ఉన్న బిందుమీనన్ ఫౌండేషన్, హాస్పిటల్ కార్యాలయంలో జరిగిన యాప్ విడుదల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు అపోలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరామ్‌సతీష్ పాల్గొని స్ట్రోక్ కనెక్ట్ యాప్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరామ్‌సతీష్ మాట్లాడుతూ 2013 ఆగస్టు 26న ఈ ఫౌండేషన్‌ని ప్రారంభించారని వెల్లడించారు. నరాల సంబంధిత వ్యాధులతో బాధపడుతూ వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత లేని పేదలకోసం ప్రత్యేకంగా ఈ యాప్‌ని ఏర్పాటు హర్షించదగ్గ విషయమని ఆయన తెలిపారు. ఇప్పటికే బిందుమీనన్ నరాల సంబంధిత వ్యాధుల కోసం 10ఏళ్ళలో అనేక యాప్‌లను ప్రారంభించి సేవల అందిస్తున్నారన్నారు. ఈ ఫౌండేషన్ ద్వారా రోగిగ్రస్తులకు వ్యాధిపై అవగాహన కల్పించడమే కాకుండా, వారికి ఉచితంగా వైద్యసేవలను అందించడమే దీని ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ సందర్భంగా బిందుమీనన్‌ను సేవలను కొనియాడి, అభినందనలు తెలియచేశారు. అనంతరం డాక్టర్ బిందుమీనన్ మాట్లాడుతూ దేశచరిత్రలో తొలిసారిగా ఈ ప్రత్యేక యాప్‌ను నేను రూపొందించి, దానిని ప్రారంభించడం తనకు ఎంతో సంతోషాన్నిస్తుందన్నారు. ఈ యాప్ ద్వారా స్ట్రోక్ వచ్చే రోగులకు ఎప్పటికప్పుడు అది వారిని అప్రమత్తం చేయడమే కాకుండా, వారికి తగు సంకేతాలని కూడా ఇస్తుందన్నారు. ఈ యాప్ బిందుమీనన్ ఫౌండేషన్‌కి ఇదొక నిదర్శంగా నిలుస్తుందన్నారు. ఇప్పటికే తన ఫౌండేషన్ ద్వారా న్యూరాలజీ ఆన్ వీల్స్‌ని గ్రామీణ ప్రాంతాల్లోని రోగులకు ఉచిత వైద్యాన్ని అందిస్తున్నామని, సుమారు 12 వేలమందికి పరీక్షలు కూడా చేశామన్నారు. ఎపిలెప్సీ హెల్ప్ పేరుతో ప్రత్యేక యాప్ ద్వారా 18008916977 ఫోనుతో సేవలను అందిస్తున్నామన్నారు. వ్యాధులపై అవగాహన కూడా కల్పిస్తున్నామని వివరించారు. తన ఫౌండేషన్ ద్వారా రోగాల పట్ల అవగాహన కల్పిస్తూ, పేదలకు ఉచితంగా వైద్యం అందించడమే తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఇన్నేళ్ళలో ఎన్నో నేను సేవలకు ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులను సొంతం చేసుకున్నానని ఆమె ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఏకాగ్రతతో చేసే పూజల ద్వారా శ్రీ లలితాంబికా దేవి అనుగ్రహం



పెంచలకోన(రాపూరు),అక్టోబరు22ప్రభాతవార్త భకు లు పూజలు చేయడం ద్వారా శ్రీ లలి తాంభికా దేవి అనుగ్రహం పొందవచ్చని పెంచలకో నలోని మాతృదేవి విశ్వశాంతి అశ్రమ వ్యవస్థాపకురాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తెలిపారు. కోనలోనిమణిద్వీప మహాసం స్థానం లోని శ్రీ లలితాంభికా దేవి, శ్రీ మహా సరస్వతీ దే వి, శ్రీ మహాలక్ష్మీ దేవిలకు నిర్వహిస్తున్న శరన్నవరాత్రోత్స వాలలో 8వ రోజైన ఆదివారం శ్రీ లలితాంభికా దేవి, శ్రీ మహాలక్ష్మీ దేవి, శ్రీ మహా సరస్వతీ దేవిలకుకరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తన స్వహస్తాలతో పాలు,పెరుగు,నెయ్యి, తేనే.పంచదార, పసపు,కుంకుమ,చందనం, పలు రకాలైన పండ్ల రసాలు, వివిధ రకాలైన సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించి హారతులు సమర్పించారు. అనంతరం శ్రీ మహాకాళేశ్వరుడు, శ్రీ మహాకాళేశ్వరీ అమ్మవార్లను పల్లకిలో యాగశాలకు తీసుకువచ్చి పూజలు నిర్వహించారు. తదుపరియాగశాలలో శ్రీ మహా గణపతి హోమం, శ్రీ లలితాదేవి సహస్రనామ హోమం, శ్రీ ఛండీ హోమం,నవగ్రహ శాంతిహోమం,శ్రీ లక్ష్మీనృసింహ స్వామి హోమం నిర్వహించారు. ఈ దినం ప్రత్యేకంగా దుర్గాష్టమి సందర్భంగా శ్రీ దుర్గాసూక్త హోమం, లక్ష మొదుగలతో శ్రీ మహా గణేష లక్ష మొదుగల హోమం, వేదపండితుల మంత్రోచ్ఛరణల మద్య శాస్త్రోక్తంగా నిర్వహించారు.తదుపరి అమ్మ విజయేశ్వరీ దేవి హోమ గుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. సాయంత్రం శ్రీ లలితాస హస్రనామ సామూహిక కుంకుమార్చణ, దేవి సంకీర్తనలు,కమల హారతులు, సహస్ర జ్యోతుల దివ్య మంగళ హారతులు,వింజామరఊయల సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ లలితాంభికా దేవికి ఆష్టా దశ దుర్గా దేవి ఆలంకారం నిర్వహించి,వ్యాఘ్ర వాహనంపై(పులి వాహనంపై) వుంచిఅశ్రమంలోని మాఢవీధులలో అత్యంత వైభవంగా మంగళవాయిద్యాలు, బాణసంచా కాల్పుల మద్య క్షేత్రోత్స వం నిర్వహించారు. పెద్ద ఎత్తున అమ్మవారి శరన్నవరాత్రోత్స వాలలో పాల్గోనేందుకు వివిద ప్రాంతాల నుండి వచ్చినభక్తులకు, కావలసిన భోజన.వసతి ఏర్పాట్లను ఆశ్రమ నిర్వాహకులు పులిపాటి రేవతమ్మ, పులిపాటి విజయ్ భరత్,పులిపాటి విజయ్ గోకుల్, పులిపాటి సింధూ, పులిపాటి సౌమ్యలు పర్యవేక్షించారు. కరుణామయి విద్యాలయాల సిబ్బంది భక్తులకు సేవలందించారు.

## దుర్గాదేవి అలంకారంలో నాగవరపమ్మ

**కోవూరు, అక్టోబరు 22 ప్రభాతవార్త** : కోవూరులో వెలసియున్న గ్రామదేవత నాగవరపమ్మ దేవస్థానంలో నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా ఆదివారం ప్రాత:కా లమునే ఆలయ ప్రధాన అర్చకులు విశ్వ నాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అబి షేక పూజల్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం అమ్మవారు దుర్గాదేవి అలం కారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర భంగా స్థానిక శాంతినగర్ ప్రాంతం నుంచి సాంప్రదాయబద్ధంగా కన్నుల పండుగగా మేళతాళాలు, మంగళవాయి ద్యాలు, వివిధ వేషదారణల మధ్య ఊరే గింపు నిర్వహించారు. ఈ ఉత్స వాల్ని పురస్కరించుకొని ఆలయాన్ని విద్యు ద్దీపాలతో అత్యంత వైభవంగా అలం కరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కోవూరు శాంతినగర్ గ్రామ స్తులు వ్యవహరించారు. ఈ కార్యక్ర మంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు. ఆలయ నిర్మా ణ ధర్మకర్తలు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, ప్రసాద్ భక్తులు ఉన్నారు.

- ఆకట్టుకున్న అమ్మవారి అలంకారం స్థానిక నాగవరపమ్మ దేవస్థానంలో దేవీ నవరాత్రుల సంద ర్భంగా శుక్రవారం అమ్మవారికి బలిజ సంఘం ఆధ్వర్యంలో నెమలి ఈకలతో అత్యంత సుందరంగా ప్రతి ఒక్కరూ ఆకట్టుకునే విధంగా అలంకరణ చేపట్టారు. ఈ సుందర దృశ్యాలను చూసేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## లక్ష్మీదేవి అలంకారంలో చౌడేశ్వరి దేవి

కోవూరు,అక్టోబర్21 ప్రభాతవార్త : కోవూరులోని బుద్దివారి వీధిలో వెలసి ఉన్న శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో శ్రీ శరన్నవరాత్రి సంద ర్భం గా ఆదివారం ఆలయంలో కలశ స్థాపన కార్యక్రమాలను సాంప్రదాయ బ ద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని స్థా నిక బుద్ధివారి వీధి నుంచి కన్యకా పరమేశ్వరి దేవస్థానం వరకు కలశ ఉ త్స వ కార్యక్రమాన్ని అత్యంత వైభ వంగా మేళతాళాలు, మంగళవాయి ద్యాల మధ్య నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆదివారం అమ్మవారు లక్ష్మీదేవి అలంకా రంలో భక్తులకు దర్శినమిచ్చారు. ఆలయా న్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు.

## జెడ్పిలో జగనన్నకు చెబుదాం నెల్లూరు రూరల్ మండలం సమీక్ష సమావేశం



నెల్లూరు అర్బన్,అక్టోబర్ 22,ప్రభాతవార్త నెల్లూరు జిల్లా నూతన జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జరిగిన జగనన్నకు చెబుదాం నెల్లూరు మండలం సమీక్షా సమావేశం జరిగింది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి గ్రామ సచివాలయాలు,రైతుభరోసా కేంద్రాలు,విలేజ్ హెల్త్ క్లీనిక్‌లు ఏర్పాటు చేసి నవరత్నాలు,నవశకం ,పేదలందరికీ ఇళ్లు,భూరక్ష,రైతులకు పంటల భీమా,ఇన్పు ట్ సబ్సిడీ విత్తనాలు,మొదలగు కార్యక్రామాలు చేయడం జరగుతుందని,ప్రతి గ్రామంలో ఉన్న ఎంపిపి,ఎంపియుసిఎస్,జడ్పిహెచ్ఎస్‌లను మనబడి,నాడు-నేడు కార్యక్రమం ద్వారా వారు రూపురేఖలు మార్చడం జరిగిందని,జగనన్న గోరుముద్ద ద్వారా పిల్లలకు పౌష్టికాహారం,అందించడం,అదనపు తరగతిగదులు,డిజిటల్ తరగతులు,పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.వాలంటీర్లు,గృహసారథులు సమన్వయంతో గ్రామ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి పాలనకు,మన జగన్‌రెడ్డి పాలనకు తేడాను వివరించారు.2024లో జరగబోయే సాధారణ ఎన్నికల్లో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని పార్లమెంట్ అభ్యర్థిగా,ఆదాల ప్రభాకర్‌రెడ్డి నెల్లూరు రూరల్ శాసనసభ్యులు భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.సంబంధిత వాలంటీర్లు,పార్టీ కార్యకర్తలతో ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి సంబంధిత వాలంటీర్లు,పార్టీ కార్యకర్తలతో ప్రజలకు వివరిం చారు.ఈ సమావేశంలో నెల్లూరు రూరల్ జేసిఎస్ కోఆర్డినేటర్లు చెవిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,మండల పరిషత్ అధ్యక్షులు బూడిద పుచ్చలపల్లి రాంప్రసాద్‌రెడ్డి,వైసీపీ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్‌రెడ్డి,వైసీపీ నెల్లూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు మొయిల్లా గౌరి,వైయస్సార్సీపీ నెల్లూరు సెల్ అధ్యక్షులు పాలకుర్తి రవి,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతాలమ్మ ఆలయంలో దుర్గాష్టమి వేడుకలు



చేజర్ల,అక్టోబర్22,ప్రభాతవార్త : మండలంలోని యనమదల లో కొలువుదీరి ఉన్న శ్రీచింతాలమ్మ ఆలయంలో దసరా నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా దుర్గాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. 8వ రోజు ఆదివారం శ్రీచింతాలమ్మ అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళా భక్తులు భారీగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ పూజారి వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఉత్స వ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ గుడికి పోటెత్తిన భక్తులు

బిట్రగుంట, అక్టోబరు 22 ప్రభాతవార్త బోగోలు మండలం కోవూరుపల్లి గ్రామంలో వేంచేసి యున్న గ్రామదేవతైన శ్రీ పోలేరమ్మ తల్లి గుడికి ఆదివారం భక్తులు పోటెత్తి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. దసరా సందర్భంగా ఆదివారం కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కుబడిలో భాగంగా పొంగళ్లు సమర్పించుకున్నారు.

## శ్రీ చండీదేవి అలంకారంలో రాజరాజేశ్వరి

కోవూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త : కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో నవరాత్రి ఉత్స వాలు ఘనంగా సాగుతు న్నాయి. ఆదివారం ప్రాత:కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు గూడలి మనోహర్ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, లలితా సహస్రనామ పూ జా కా ర్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా సన్నపరెడ్డి రమణా రెడ్డి-శీనమ్మ కుటుంబసభ్యులువ్యవహరించారు. ఆలయ వ్యవ స్థాపక ధర్మకర్తలు ఆలూరు శ్రీనివాసులురెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ స్వరూప్‌కుమార్ రెడ్డి, రుత్వికులు శేఖర్‌స్వామి, సతీష్‌స్వామి, భక్తులు ఉన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు డిఎ ప్రకటించడం హర్షణీయం

**కావలి రూరల్, అక్టోబరు 22 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దసరా కానుకగా డిఎని పెంచడం పట్ల వైఎస్‌ఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.వి.నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మునీర్‌జాన్‌లు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు 3.64 శాతం డిఎ మంజూరు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు ఇవ్వడంతో ఉద్యోగులు ఎంతో సంతోషంగా వున్నారని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతి అని త్వరలో ఇతర సమస్యలు కూడా పరిష్కరిస్తుందని తెలిపారు.